





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం| 25 నవంబరు 2025

పేజీలు 8


### మెడికల్ కాలేజీలో రూ.50 కోట్లతో

# నాలెడ్జ్ సెంటర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ.భరత్

- అవసరమైన స్థలం కేటాయించండి
- టీజీవీ ఫౌండేషన్ ద్వారా అత్యాధునిక పేయింగ్ బ్లాక్ రూములకు రూ.41లక్షలు
- జిజిహెచ్‌లో పేపర్‌లెస్ సేవలు
- మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు మెడికల్ కళాశాల ఆవరణలో 50 కోట్ల రూపాయలతో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ఇక్కడే చదివి విదేశాల్లో ఉంటున్న డాక్టర్లు ముందుకు వచ్చిన నేపథ్యంలో అవసరమైన స్థలం కేటాయించాలని రాష్ట్ర మంత్రి టిజి.భరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు సర్వజన ఆసుపత్రి, మెడికల్ కాలేజీ అభివృద్ధి మిగతా 2లో






# అందరి సమ్మతితోనే రోడ్ల విస్తరణ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి టీజీ.భరత్

2లో

- మసీదు సభ్యుల అనుమతితోనే మెడికల్ కళాశాల వద్ద రోడ్డు విస్తరణ
- కిడ్స్ వరల్డ్ నుండి రోడ్డు విస్తరణ పనులు
- నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

### వ్యవసాయ రంగానికి

# కూటమి ప్రభుత్వం అండ

- రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- రైతన్నా..మీ కోసం కరపత్రాల పంపిణీలో మంత్రి ఫరూక్



రైతన్నా మీ కోసం కరపత్రాలను అందజేస్తున్న మంత్రి ఫరూక్

### తలరాతను మార్చేది

# "భగవద్గీత"

- 30న కర్నూలు జిల్లా వారికి తితిదే భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు
- పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామీజీ

8లో

### మాచినేని పల్లె పాల ఉత్పత్తుల సహకార సంఘం ఎన్నికల ప్రక్రియలో

# సందిగ్ధత

2లో

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
భారత సర్కార్ का उपक्रम A Government of India Undertaking

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అశోక్ నగర్ శాఖ (02931)**

చిరునామా: డి.నెం.45/24, మొదటి అంతస్తు, అశోక్ నగర్, కర్నూలు-518004
Email id: ubin0802930@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన {సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002 లోని రూల్8(1)}(స్థిరాస్తి నిమిత్తం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, గతంలో ఆంధ్రా బ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ నగర్ శాఖ (02931) అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 09.09.2025 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం రూ. 18,74,524.66 (పద్దెనిమిది లక్షల డెబ్బయి నాలుగు వేల అయిదు వందల ఇరవై నాలుగు రూపాయల అరవై ఆరు పైసలు) తిరిగి చెల్లించ వల్సిందిగా దరఖాస్తుదారు: శ్రీ వాసుదేవ రెడ్డి పచార్ల తండ్రి శ్రీ పి. శంకర్ రెడ్డి, ఫ్లాట్ నెం. 301, 3వ అంతస్తు, శివ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్, ఆటోమోటివ్ మహింద్ర సమీపాన, సంతోష్ నగర్, కర్నూలు – 518006. సహ–దరఖాస్తుదారు : శ్రీమతి శిల్ప పచార్ల భర్త: శ్రీ పి. వాసుదేవ రెడ్డి, ఫ్లాట్ నెం. 301, 3వ అంతస్తు, శివ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్, ఆటోమోటివ్ మహింద్ర సమీపాన, సంతోష్ నగర్, కర్నూలు–518006 వారిని కోరారు. రుణగ్రహీత సదరు మొత్తాన్ని వెనుకకు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న ఆస్తిని దిగువ సంతకం దారు 20.11.2025వ తేదీన స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా రుణగ్రహీతలకు నోటీసు ద్వారా, ప్రజానీకానికి సాధారణంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా రుణ గ్రహీతల నుండి 08.09.2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 18,74,524.66 (పద్దెనిమిది లక్షల డెబ్బయి నాలుగు వేల అయిదు వందల ఇరవై నాలుగు రూపాయల అరవై ఆరు పైసలు), మరియు దానిపైన తదుపరి వడ్డీ మరియు ఏవేని ఇతర ఛార్జీలు ఉంటే వాటిని రాబట్టుకొనుట కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకు లోబడి ఉంటాయని రుణ గ్రహీతలను ప్రత్యేకించి, ప్రజానీకాన్ని సాధారణంగా ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని ఏర్పాట్లను గమనించ వలసిందిగా రుణగ్రహీత/లను కోరడమైనది.

**స్థిరాస్తి వివరాలు:** కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, కర్నూలు నగర పాలక సంస్థ ఏరియా హద్దులలో సంతోష్ నగర్, 96వ వార్డులో గల మామిదాలపాడు గ్రామ సర్వే నెం. 55/1A, 55/1B, 56/1, 56/2A & 56/2C3లో గల 515.55 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.111 & 112లో నిర్మించిన "శివ ప్యారడైజ్" పేరు గల భవనంలో మొత్తం 515.55 చ.గజాల విస్తీర్ణంలో అవిభాజ్య విడి 4.242% వాటా 21.871 చ.గజాలతో పాటు 1022 చ.అడుగుల విస్తీర్ణపు బిల్టప్ ఏరియా (సుమారు... దీనిలో కామన్ ఏరియా కలిసి వున్నది), 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 301 కలిగిన భూమి మరియు భవనం యావత్తు. శివ ప్యారడైజ్ హద్దులు : తూర్పు: ప్లాట్ నెం. 113, పశ్చిమం: ప్లాట్ నెం. 110, ఉత్తరం: ప్లాట్ నెం.115 & 116, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. శివ ప్యారడైజ్‌లో ఫ్లాట్ నెం. 301 హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై (ఖాళీ), పశ్చిమం: 6'6" వెడల్పు కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై (ఖాళీ), దక్షిణం: ఓపెన్ టు స్కై (ఖాళీ).

తేదీ: 20.11.2025, ప్రదేశము: కర్నూలు అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మెడికల్ కాలేజీలో రూ. 50 కోట్లతో నాలెడ్జ్ సెంటర్

**(మొదటి పేజీ తరువాయి)**

కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అల్యూమ్ని డాక్టర్ల సంఘం కోరుతున్నట్లుగా వారికి అనుకూలమైన స్థలాన్ని ఇచ్చేందుకు కాలేజీ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పేపర్‌లెస్ సేవలు అందుబాటులోకి రావాలని ఆయన సూచించారు. నెక్స్ట్ జెన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలు పేపర్ లెస్ చేయాలని ఆయన చెప్పారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు ఏర్పాటు చేసుకోవాలని, వీటిని వినియోగించుకునే వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి డిఐఓ ప్రవీన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. రోగులకు అవసరమైన పరీక్షలు, మందుల కోసం బయటకు పంపకూడదని, ఉత్తమ వైద్యసేవలు అందాలని ఆయన చెప్పారు. వేల మందికి వైద్య సేవలు అందిస్తున్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్‌ను కేటాయించాలని ఏపీఎస్పీడిసిఎల్ ఎస్సీ ప్రదీప్‌కుమార్‌ను మంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సమయంలో ఆటోమేటిగ్గా పని చేసే జనరేటర్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఐసీయూలో ఎయిర్ కండిషన్స్ యూనిట్ వివరాలు, ఆసుపత్రికి అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, కంటి ఆసుపత్రికి కావలసి ఓటిఎస్ మిషన్, క్యాన్సర్ ఆసుపత్రికి రావలసిన 20 కోట్ల రూపాయల బడ్జెట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా రోగుల సహాయకులకు నిర్మించ తలపెట్టిన విశ్రాంతి భవనం తదితర విషయాలపై నివేదిక ఇవ్వాలని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుని మంత్రి ఆదేశించారు. సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, క్యాన్సర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రకాశ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు ప్రవీణ్, రఘునాథ్‌రెడ్డి, జగదీష్, ప్రదీప్, ఎపిఎంఐడిసి సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సమ్మతితోనే రోడ్ల విస్తరణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా అవసరమైన చోట్ల రోడ్ల విస్తరణ చేస్తామని రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ చెప్పారు. కర్నూలు మెడికల్ కళాశాల మలుపు వద్ద మసీదుకు చెందిన దుకాణాలను తొలగించి 35లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రోడ్డు, డ్రైనేజీ, పైపులైన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను అందరి అనుమతితోనే చేస్తామని, ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట హంద్రీ బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణకు ఏర్పాట్లు చేస్తున్నామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ట్రాఫిక సమస్య తగ్గించేందుకు కళ్యాణ్ జ్యువెలర్స్ నుండి బుధవారపేటకు హంద్రీ నదిపై వంతెన నిర్మించే ఆలోచన కూడా చేస్తున్నామని ఆయన చెప్పారు. మెడికల్ కళాశాల మలుపు వద్ద ఇరుకైన రహదారి ఉన్న కారణంగా అనేక ప్రమాదాలు జరిగాయని, వైద్య విద్యార్థులు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోయారని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఇంత కాలానికి ఈ సమస్యకు పరిష్కారం దొరికిందని, రోడ్డు విస్తరణకు సహకరించిన మసీదు కమిటీని ఆయన అభినందించారు. రోడ్డు విస్తరణతో ఇక్కడ ప్రమాదాలకు గురై మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుందని ఆయన చెప్పారు. మసీదు ముందున్న దుకాణాలను రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించే అంశాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు కృషి చేశాయని, అయితే మసీదు కమిటి సభ్యులు సహకరించడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని ఆయన చెప్పారు. కర్నూలు నగర నడిబొడ్డున ఉన్న ఏ,బీ,సీ క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ వస్తుందని మంత్రి మరోసారి చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు ఉంటాయని ఆయన చెప్పారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, ఇప్పటికే 10వేల కోట్ల రూపాయల పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమమయ్యిందని ఆయన చెప్పారు. అలాగే 23వేల కోట్ల రూపాయల సెమీ కండక్టర్ పరిశ్రమ రానున్నదని ఆయన చెప్పారు.

మెడికల్ కళాశాల మలుపు వద్ద రోడ్డు విస్తరణ మంత్రి టి.జి.భరత్ చొరవతోనే సాధ్యమైందని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు మతం పేరు చెప్పి రాజకీయం చేయాలని కొందరు ప్రయత్నించారని, అయితే మంత్రి చూపిన చొరవ ఎలాంటి సమస్యలు లేకుండా సమస్య పరిష్కరించబడిందని ఆయన అన్నారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు అభివృద్ధికి టిజి కుటుంబం కట్టుబడి ఉందని, రాజ్‌విహార్ నుండి సి.క్యాంప్ సెంటర్ వరకు రోడ్డు విస్తరణకు అప్పట్లో టిజి వెంకటేష్ చర్యలు తీసుకుంటే, ఇప్పుడు మెడికల్ కళాశాల మలుపు వద్ద రోడ్డు విస్తరణ ఆయన కుమారుడు, మంత్రి భరత్ పూర్తి చేశారని చెప్పారు. వారితోనే కర్నూలు అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ విశ్వనాథ, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, మునిసిపల్ ఎస్ఇ శేషసాయి, స్థానిక నాయకులు మన్సూర్, అబ్బాస్, రామాంజనేయులు, స్వామిరెడ్డి, పరమేశ్వరయాదవ్, మసీద్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**సిఎంలు మాట్లాడాలి: కార్పొరేటర్ భర్తలపై జోకులు పేల్చిన భరత్ :** ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్ల భర్తలను సిఎంలుగా ప్రస్తావించిన భరత్ సిఎంలంటే కార్పొరేటర్ మొగుళ్లు అంటూ జోకులు పేల్చి అందరినీ నవ్వించారు. ఇప్పుడు సిఎం రామాంజనేయులు మాట్లాడతారంటూ చెప్పిన మంత్రి భరత్ సిఎం అంటే వివరణ కూడా ఇచ్చారు. తాను మాట్లాడే ముందు కూడా సిఎంలంటూ మరోమారు ప్రస్తావించి అందరినీ నవ్వించారు.

## వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అండ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం పోలూరు గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి రైతన్నా మీ కోసం కరపత్రాలను పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అండగా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వాటి ప్రయోజనాల గురించి ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చంద్రన్న నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అని తెలిఆరు. ఈనెల 24వ తేదీ నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి సర్కార్ పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకుని వచ్చి అన్నదాతలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, పైరెడ్డి జోజిరెడ్డి, జయచంద్రారెడ్డి, కిరణ్‌కుమార్, ఆనందరెడ్డి, అర్ఫాత్ బాషా, వ్యవసాయశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, సొసైటి చైర్మెన్ నాగేశ్వర్ రావులు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో రైతున్న మీకోసం కార్యక్రమంను ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం వైపు మక్కువ చూపాలని అన్నారు. సూక్ష్మ సేద్యం ద్వారా నీటిని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతులందరికి రైతు ఖాతాలలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చే సినట్లు తెలిపారు. అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి మూర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ, జావిద్, తదితరులు పాల్గొన్నారు.



## మాచినేని పల్లె పాల ఉత్పత్తుల సహకార సంఘం ఎన్నికల ప్రక్రియలో సందిగ్ధత

**-రెండు నామినేషన్లు వచ్చాయంటున్న ఎన్నికల అధికారులు**

**-ఎన్నికల ప్రక్రియ మొదలు కాలేదంటున్న ఎంపీడీవో**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని రుద్రవరం మండలం మాచినేనిపల్లె పాల ఉత్పత్తుల సహకార సంఘం కి సోమవారం జరిగిన ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికారుల్లో సందిగ్గత నెలకొంది. మాచినేని పల్లెపాల సొసైటీ సహకార సంఘం ఎన్నికకు సంబంధించి రెండు నామినేషన్లు వచ్చాయని, రెండు నామినేషన్లు మాత్రమే రావడంతో వారిద్దరూ ఏకగ్రీవమైనట్లుగా ఎన్నికల అధికారి ప్రతాపరెడ్డి పేరుతో జారీచేసిన ధ్రువీకరణ పత్రం హల్చల్ గా మారింది. అయితే రుద్రవరం ఎంపీడీవో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరగనేలేదని ప్రకటన విడుదల చేయడంతో ఎన్నిక ప్రక్రియలో సందిగ్ధత నెలకొంది. ఇది ఇలా ఉండగా మాచినేని పల్లె పాల సహకార సొసైటీ ఎన్నికలకు సంబంధించి ఎస్వి జగన్మోహన్ రెడ్డి, జెల్లయ్య నామినేషన్ వేయడం జరిగిందని రెండు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఇచ్చిన ధ్రువీకరణ పత్రంలో ఉండటం విశేషం. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని శాంతి నగరం, మాచినేని పల్లె, డబ్ల్యూ గోవిందీన్నే, డబ్ల్యూ .కొత్తపల్లి,గుండుపాపల పాల సహకార సొసైటీ ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. 30 పోలీస్ యాక్టు ఆదివారంనుండిఅమల్లోకి రావడంతో కీలక వ్యక్తులను గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. తెదేపానేత భూమా జగద్విఖ్యాతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల నానీలను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

## గ్రామంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలి – డీఎస్పీ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని 80–బన్నూరు గ్రామంలో జూపాడుబంగ్లా ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామాంజనాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని అన్నారు. భూ వివాదాలు, మతపరమైన సమస్యలు, శాంతి భద్రతల నిర్వహణ, రహదారి భద్రత, బాల్య వివాహాల నివారణపై ప్రజలకు వివరించారు. అలాగే ఫోక్సో కేసులు, మహిళపై నేరాలు, ముఖ్యంగా ప్రజలను మోసం చేస్తున్న సైబర్ క్రైం వంటి అంశాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 100, 112, 1930 నంబర్ల గురించి ప్రజలకు తెలియజేశారు. గ్రామాలలో ఎవరైనా సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడినా, ప్రజా శాంతి భద్రతలకు బంగం కలిగించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, 80–బన్నూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి - కమీషనర్ పి విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వస్తున్న అర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్‌యస్‌కి 23అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు.


ప్రజా వినతులు స్వీకరిస్తున్న కమీషనర్ విశ్వనాథ్

కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ

**:- వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్**


మాట్లాడుతున్న కటికె గౌతమ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్ అన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపిపి విధానాన్ని కొత్తగా తీసుకొచ్చి ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేయడమే కూటమి ప్రభుత్వ కుట్ర అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ప్రైవేటు పెత్తనం ఏంటని ప్రశ్నించా రు. ప్రైవేటీకరణ చేయనివ్వకుండా విద్యార్థులంతా ఏకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎజాస్ హుస్సేన్, బోయ శ్రీధర్, తిరుమలేష్, విద్యాసాగర్, ఉసేనయ్య పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరి .. ఎస్సై ఓబులేష్

**-వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ**

**మిడుతూరు మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సిహెచ్ ఓబులేష్ అన్నారు. మండలంలోని మిడుతూరు ముఖద్వారం వద్ద వాహనదారులకు, యువతకు రోడ్డు ప్రమాదాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుపైకి ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని అవగాహన కల్పించారు. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రతలో భాగంగ రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు తప్పకుండా మోటార్ వెహికల్ నిబంధనలు పాటించాలని, పరిమితి వేగంతో ప్రయాణించాలని, వాహనదారులు నిబంధనలు పాటించి ప్రయాణం చేయడం వల్ల సుఖప్రదంగా, క్షమంగా ఇళ్లకు చేరవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ సుబ్బయ్య హెడ్ కానిస్టేబుల్ రావుఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలి - కుంచం




**మేజర్ న్యూస్- చాగలమర్రి :** దేశవ్యాప్తంగా ఉండే అన్ని రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థ, శాసన మండలి వ్యవస్థను రద్దు చేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. చాగలమర్రి పట్టణంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 153 ఆధారంగా ప్రధాన మంత్రి సలహా మేరకు రాష్ట్రపతి గవర్నర్లను నియమిస్తున్నారన్నా రు. అయితే గవర్నర్లు అధికారంలో ఉన్న రాజకీయ పార్టీకి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారన్నారు. పక్షపాతంగా ఉంటూ కేంద్రంలోని పాలక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై రాష్ట్రపతికి లేఖ రాసినట్లు ఆయన తెలియజేసారు. కార్యక్రమంలో రాయలసీమ రాష్ట్ర సమితి నాయకులు రామసుబ్బారావు, సాదర్‌వలి, ముస్కిన్,సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక రీ ఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీ ఓపెన్ అయిన 479 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మొత్తం 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు.

# సబ్జెక్టు నిపుణులకు కోఆర్డినేషన్ మీటింగ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వి లర్నింగ్ డిజిటల్ స్టూడియోలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచుటకు తీసుకునే చర్యలలో భాగంగా, డివిజన్ స్థాయిలో జరుపబోవు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి సంభంధించి, టెన్త్ క్లాస్ సబ్జెక్టుకు బోధిస్తున్న సబ్జెక్టు నిపుణులతో సోమవారం కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కోఆర్డినేషన్ సమావేశంలో ప్రతి సబ్జెక్టుకు 12మంద చొప్పున మొత్తం 84మంది సబ్జెక్టు నిపుణులు హాజరై ఒకరోజు శిక్షణలో ఇవ్వవలసిన అంశాలపై చర్చించారు. ఈ సందర్బంగా జిల్లా విద్యా శాఖ అధికారి


మాట్లాడుతున్న డిఈఓ శామ్యూల్ పాల్

శామ్యూల్‌పాల్ మాట్లాడుతూ పరాక్ సర్వేలో కానీ, పదవ తరగతి ఉత్తీర్ణతలో కానీ కర్నూలు జిల్లా చివరి స్థానంలో ఉండటానికి టీచర్ల కొరత చాలా ఉండేదని ఈ విద్యా సంవత్సరంలో మెగా డిఎస్‌సి ద్వారా ప్రమోషన్స్ ద్వారా చాలావరకు ఉపాధ్యాయుల కొరత తీరిందని పశ్చిమ ప్రాంతం మండలాల్లోని విద్యార్థులు వలసలు వెళ్లే పరిస్థితులు ఉన్నాయని వీటన్నింటిని అధిగమించి కమీషన్ ఇచ్చిన 100రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి విద్యార్థుల ఉత్తీర్ణత స్థాయిని పెంచడానికి సబ్జెక్టు నిపుణులను కార్యోన్ముఖులను చేయడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ గోవింద నాయక్ పాల్గొన్నారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్‌ను డిసిఈబి సెక్రటరీ బి నాగరాజు, సీనియర్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ శర్మలు సమన్వయం చేయడమైంది.

## వీఆర్ఏలకు కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ ధర్నా

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు మల్లయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు,తిప్పన్నలు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సేవకులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని వాటన్నిటినీ పరిష్కరిస్తామని గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు ఉన్నటు వంటి కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. గ్రామ సేవకుల కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు చొప్పున ఇవ్వాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతి కల్పించాలని అదే విధంగా వీఆర్ఏలకు అదనపు డ్యూటీలను వేయరాదని, తక్షణమే పేస్కేలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు బి. వెంకటేష్‌మండల అధ్యక్షుడు కోసిగి శాంతరాజు, శివరాజు,ప్రభాకర్, పెద్దకడు బుర్ మండల అధ్యక్షులు రమేష్, భీమన్న, హొళగుంద జయప్ప, గ్రామ వీఆర్ఏలు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

# వసుధా ఫౌండేషన్ సేవలు మరువలేనివి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** వసుధా ఫౌండేషన్ సేవలు మరువలేనివని ఆర్యవైశ్య మహా సభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య తెలిపారు. సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలోని శీనయ్య కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి, నాగరాజు చేతుల మీదుగా రూ. 24వేల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి వసుధా ఫౌండేషన్ ద్వార బనగానపల్లె నియోజకవర్గంలో వందలాది మంది రోగులకు వేలాది మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతోపాటు ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బనగానపల్లె పట్టణానికి చెందిన వెంకట రమణ సయ్యద్ అత్తావుల్లా , ప్రతాప్‌లకు చెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూ శీనయ్య మేలును మరు వలేమని వారి ద్వార వసుధా ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు శరత్‌బాబు, పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## మద్దూరు గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభం

**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మద్దూరు గ్రామంలో రైతు సంఘ అధ్యక్షులు తిమ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల అధ్యాయాన్ని మార్చేందుకు ప్రభుత్వం విస్తృతంగా పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకాల కింద రెండు విడతల్లో 14000 చెల్లించాలని రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందన్నారు. తుఫానులు, మొక్కజొన్న పంట రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా మండలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయేందుకు ప్రాంతీయ ఎమ్మెల్యే ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థించారని, త్వరలో ఈ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. వ్యవసాయ పరికరాలపై సబ్సిడీలు, రైతులకు అవసరమైన మద్దతు వంటి అన్ని విషయంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ వెంకట శివుడు, వీఆర్వో శ్రీనివాసులు, సొసైటీ సీఈవో ముర్తుజావలి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పెద్దకడుబూరులో అన్నదాత సుఖీభవ పథకంపై టిడిపి ఇంటింట ప్రచారం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నధాత సుఖీభవ పథకం పై సోమ వారం పెద్దకడుబూరు గ్రామంలో రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమాకాంత రెడ్డి. పెద్దకడబూరు మండల టిడిపి కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున. ఉపాధ్యక్షులు నలమల విజయ్ కుమార్. పెద్దకడబూరు మండల మాజీ కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న. మండల వ్యవసాయాధికారి సుచరిత అధ్వర్యంలో గ్రామంలో నేరుగా రైతులు ఇళ్లు వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుతోపాటు అన్న ధాత సుఖీభవ వలన రైతులకు పెట్టుడి కింద ఆర్థిక సహాయం అందజేత గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నీటి భద్రత. ఆధారిత పంటల ప్రోత్సాహం. అగ్రిటెక్ వినియోగం. ఫుడ్ ప్రాసెసింగ్ అభివృద్ధి. ప్రభుత్వం నుంచి సంపూర్ణ మద్దతు వంటి అంశాల్లో కూటమి ప్రభుత్వం నిబద్ధత తో ముందుకు సాగుతోందని వారు అన్నారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్నా సంక్షోభాన్ని అధిగమించి సంక్షేమ దిశగా సాగేందుకు కూటమి ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీలు కేవలం 17 నెలలోఅమలలోకి తెచ్చి రైతులు విశ్వాసాన్ని సూపర్ హిట్ గా నిలిచిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరేష్ గౌడ్ .కె.మల్లికార్జున. హనుమంత రెడ్డి ఎంజి. నరసన్న బోయనరసింహులు. కందనాతినరసప్ప. తలారి అంజి. చంద్ర. రామాంజనేయులు. వ్యవసాయా శాఖా సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# “ రైతన్నా - మీకోసం” పంచ సూత్రాలపై ఇంటింటికి తిరిగి అవగాహన

**-రైతులకు అవగాహన కల్పించిన కాత రమేష్ రెడ్డి**



**మిడుతూరు మేజర్ న్యూస్:** మిడుతూరు గ్రామంలో సోమవారం రోజున వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో “రైతన్నా – మీకోసం” కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టిడిపి కన్వీనర్ కాత రమేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి ‘రైతన్నా–మీకోసం’కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అండగా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి ఆయన రైతులను అడిగి తెలుసుకుంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాత మాట్లాడుతూ... “కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని . చంద్రన్న నాయకత్వంలోవ్యవసాయ రంగాన్నిలాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం” అని తెలిపారు. ‘రైతన్నా–మీకోసం’ కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.

**రైతన్నా-మీకోసం పంచ సూత్రాలు:** నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్ , ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి, అన్నదాతలకు అన్నివిధాలా అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాత రమేశ్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారి పీరు నాయక్ ఏ ఈ ఓ అశోక్ ఎంపీఈఓ అశోక్,సచివాలయసిబ్బంది,ఇతరఅనుబంధశాఖలసిబ్బంది మురళి, స్థానిక నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జనసేన భీమా కార్యకర్తలకు ధీమా..!

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :**


లలితమ్మకు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్సీ నాగబాబు

జనసేన భీమా ద్వారా కార్యకర్తలకు భరోసా ఉంటుందని జనసేన కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు అన్నారు. గత 8నెలల క్రితం జనసేన కార్యకర్త బండ శ్రీనివాసులు మరణించడంతో జనసేన పార్టీ తరపున సోమవారం మంగళగిరి తాడేపల్లిలో మృతుడి కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ. 5లక్షలు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, ఏపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా ఆకెపోగు శ్రీనివాసులు మాట్లాడుతూ బండ శ్రీనివాసులు 8నెలల క్రితం ప్యాలకుర్తి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించాడన్నారు. శ్రీనివాసులు జనసేన భీమా కలిగి ఉండడంతో వారి కుటుంబానికి రూ. 5లక్షల చెక్కును మృతుడి భార్య లలితమ్మకు అందచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన 220కుటుంబాలకు చెక్కులు అందచేశారన్నారు. చెక్కును అందుకున్న భార్య లలితమ్మ, చెల్లి జగదీశ్వరమ్మలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ సహాయం రావడానికి కృషి చేసిన ఆకెపోగు రాంబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు మేలు చేసేందుకు ఏర్పడిందే కూటమి ప్రభుత్వం

**- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**
**- ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటలతో రైతన్నలకు ఉజ్వల భవిష్యత్తు**


సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేశానికి రైతే వెన్నముకని అలాంటి అన్నదాతను అన్ని విధాలుగా ఆదుకొని అండగా నిలిచేందుకు ఏర్పడిందే కూటమి ప్రభుత్వమని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బుడ్డా మండలంలోని బాతనంతాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ లబ్దిదారులైన రైతుల ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న మేలుల గురించి వివరించారు. రైతన్న మీకోసం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డాకు వ్యవసాయాధికారి హేమలత పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలుకుగా గ్రామస్తులు అట్టహాసంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు లాంటి పంచసూత్రాల ద్వారా రైతుల సంక్షేమాభివృద్ధికి కృషి చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పంటల సాగులో రైతులకు భద్రత కల్పిస్తు నిరంతరం పంటల సాగులో సలహాలు , సూచనలు ఇస్తు లాభసాటిగా వ్యవసాయం సాగు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల సాగును చేపడితే ఉజ్వల భవిషత్‌ను పొందవచ్చన్నారు. 90 శాతం సబ్సీడి ద్వారా బిందు సేద్యంకు డ్రిప్ పరికరాలు అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభ పథకం ద్వారా ఇది వరకే పంటసాగులో ఆర్థిక సహాయాన్ని రైతులకు అందించడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేస్తు రైతులను లాభసాటి పంటల సాగుతో ఉజ్వల భవిషత్ వైపు నడిపించేందుకు కూటమి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతుల స్థితి గతులను , ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా , ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాల ద్వారా చేస్తున్న మేలులను వివరించేందుకు ప్రతి రైతు ఇంటికి తిరిగేందుకు రైతన్న మీకోసం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు అండగా ఉండి రైతు ఇంటి సిరులు పండించడమే ధ్యేయం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# ఆలయ అభివృద్ధిపై సమావేశం



**గడివేముల మేజర్ న్యూస్ :** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన ఉన్న శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారంనాడు ఆలయఅధికారి చంద్రశేఖర్ రెడ్డి మరియు చైర్మన్ కంది శ్రీనివాసులు ధర్మకర్తల సభ్యుల సమక్షంలో ఆలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి కొరకు ఆలయంలో లోపల ఫ్లోరింగ్ పనులను మరియు ఆంజనేయ స్వామి వద్ద ముఖ మండపం మరియు యోగశాల మరియు లడ్డు తయారు చేసే వంటగది మరియు తదితర అభివృద్ధి పనులపై బడ్జెట్ ప్రణాళికలను అంచనా వేసి దేవదాయ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి నివేదికను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, పురోహితులు శ్యాంసుందర్ శర్మ, పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**- గిత్తా చొరవతో నాగటూరు రైతుల కళ్ళల్లో ఆనందం**
**- ట్రాన్స్ ఫార్మర్ కోసం నిధులు మంజూరు చేసిన కలెక్టర్**



**జూపాడుబంగ్లా ,నందికొట్కూరు, నంది కొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నుముక రైతు అలాంటి కళ్ళల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా రైతులతో కలిసికలిశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మండల పరిధిలో మెట్ట ప్రాం తం మరియు కేసి కట్టు కింద కొన్ని వందల ఎకరాల్లో రైతుల పంటలు సాగు చేశారని నాగటూరు లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనికలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య తీసుకొచ్చా రు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా రైతుల శ్రేయస్సు కోసం నాగటూరు లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్ఫర్ మోటార్‌మరమ్మత్తులు కోసం రూ. 38 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. రైతుల శ్రేయ స్సు కోరే రైతు బాంధవుడు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అని పలువురు రైతులు కొనియాడా రు. పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, జూపాడు బంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు లక్ష్మాపురం షమీం చిన్నయ్య ఖాదర్ మల్లికార్జున్రెడ్డి బ్రహ్మానంద రెడ్డి సగినల ఉసేనయ్య శేఖర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నూతన కార్యక్రమం రైతన్న “మీ కోసం”



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతు బలోపేతానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నూతన ఒరవడికి నాంది పలికింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని, అందుకు రైతు సోదరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు రైతన్న మీకోసం అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్థానిక బెలగల్ గ్రామంలో సోమవారం మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్‌కుమార్ ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 24 నుండి 29 వరకు అధికారులు ప్రతి రైతు ఇంటిని దర్శించి ప్రభుత్వ పథకాలను వివరించి ప్రభుత్వం నుంచి రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సద్వినియోగం చేసుకునేలా,అదేవిధంగా వ్యవసాయంలో నూతన సాగు విధానాలను వివరిస్తూ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచేలా, వ్యవసాయంలో తక్కువ నీటితో స్ప్రికర్ల సాయంతో పంటలు పండించేలా రైతు పండించిన పంటలకు మద్దతు ధరను రైతులకు తెలిసేలా అదే విధంగా అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయంలో రైతుకు అండగా ఉంటూ పెట్టుబడి సాయం అందిస్తూ ప్రోత్సాహం అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అదేవిధంగా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రైతు సోదరులకు అందిస్తున్న వ్యవసాయ పరికరాల గురించి, పంట నష్టం సాయం. పంట ఇన్సూరెన్స్ వంటి వాటిపై రైతు సోదరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ గ్రామ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వరి, వేరుశెనగ పంటలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ఆదోని, మేజర్ న్యూస్ :**

వరి, వేరుశెనగ పంటలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పత్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లయ్యలు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ, ఈ ఏడాది పత్తి, వేరుశెనగ, వరి పంటల ధరలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. కనీస మద్దతు ధరలు అమలు కాకపోవడం వలన పెద్ద ఎత్తున రైతులు నష్టపోతున్నారన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. స్లాబ్ బుకింగ్ చేసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాణ్యమైన పత్తిని మాత్రమే కొనుగోలు చేసి తడిసిన గుడ్డి పత్తిని కొనడం లేదన్నారు. దీని వల్ల రైతులు అయిన కాడికి వ్యాపారస్తులు అమ్ముకొని తీవ్ర నష్టపోతున్నారు. వేరుశెనగ పంటకు కనీస మద్దతు ధర క్వింటాలకు రూ. 7,260లు, వరి పంట క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రంకం క్వింటాల్‌కు 2,389లు అమలు కావడం లేదన్నారు. వేరుశెనగ రైతులు క్వింటాల్‌కు రూ. 2వేలు వరకు నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి, వేరుశెనగ పంటలను కొనుగోలు చేయాలని, ఆదోనిలో వేరుశెనగ గ్రేడింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిగా పత్తి కొనుగోలు చేయాలన్నారు. అనంతరం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమంతు, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థి అఖిలప్రకాష్‌తో ఉపాధ్యాయ బృందం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై.ఈ అఖిల్‌ప్రకాష్ పదవ తరగతి జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరీ తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో హెచ్.ఎం చెన్నకేశ్వరీ మాట్లాడుతూ అఖిల్ ప్రకాష్‌కు 26.11.2025 నుండి 02.12.2025 వరకు అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఈటా నగర్‌లో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. అలాగే వెస్ట్‌గోదావరి జిల్లాలో ఏలూరులో 30.10.2025 నుండి 02.11.2025 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో 78కేజీల విభాగంలో అండర్ – 17లో బంగారు పథకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి అఖిల్ ప్రకాష్‌ను పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరీ, పాఠశాల విద్యాకమిటి ఛైర్మెన్ సుధాకర్, మౌలాలి, ఉపాధ్యాయులు చెన్నయ్య, రవిప్రకాష్ , పుల్లయ్య, చంద్రశేఖరయ్యలు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కొత్తపేటలోని టుటౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 95ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు వింటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# నల్లగా మారిన కులుమాల కుంట నీరు

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, రైతులు**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కులుమాల గ్రామంలోని నీటి కుంట లోని నీరు గత మూడు రోజులు గా నల్లగా రంగు మారడంతో ఆ నీటి పట్ల గ్రామస్థులు, పశువుల యజమానులు, రైతులు అనుమానం,ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివార్ల ఉన్న నీటి కుంటకు ఎల్లెల్సీ నుంచి నీటిని సరఫరా చేస్తారు. అయితే గతంలో ఎన్నడు లేని విధంగా నీరు నల్లగా మారడంతో పాటు దుర్గంధం వస్తుంది కావున పశువులు ఈ నీటిని తాగడం లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు. పశువులు ఈ నీటిని తాగితే మృతి చెందే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైన గిట్టని వారు నీటిలో విషం కు సంబందించిన మందుకలిపారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుంట పక్కనే గ్రామానికి తాగునీరు అందించే బోర్లు ఉన్నాయి. ఈనీటి ఆధారంగానే బోర్లు కు నీరు అందుతుంది. దీంతో గ్రామస్థులు గ్రామ కార్యదర్శి, ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు నీటిని ల్యాబ్కుతీసుకువెళ్లి పరీక్షలు చేస్తున్నట్లు తెలిసింది. కుంటలో ఉన్న నీటిని మంచినీటిగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

**– రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపుకు ఉత్తర్వులు జారీ**

**– మంత్రి ఎన్ఎండీ ఫరూక్**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఏపీ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2014 నుంచి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

# మంత్రాలయంలో రైతన్న మీ కోసం..

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయంలో టీడీపీ టౌన్ ఇంచార్జీ రైతన్న మీ కోసం కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మంజూరైన డబ్బులు ఖాతాల్లో జమ అయ్యాయా, లే దా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఆశోక్‌రెడ్డి, నరసింహులు, డిసి తిమ్మప్పలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులకు అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ బాలు, పశ్చిమ వర్ధక శాఖ పిహెచ్ఏ అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయాలని కలెక్టర్‌కువినతి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఆలూరు నుంచి ఎల్లార్తి గ్రామానికి వెళ్లే రోడ్లకు మరమ్మత్తులు చేయాలని బిసివై పార్టీ కర్నూలు జిల్లా ఇంచార్జీ ఎల్లార్తి అర్జున్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్.ఈకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్ధాంతరంగా నిలిపేసిన రోడ్లను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, నిలబడి పోయిన రోడ్ల పనులను పునః ప్రారంభించడానికి సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీ చేసి ప్రయాణీకులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి జిల్లా కలెక్టర్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి సునీత, ఆమె భర్త బోయ తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎల్లార్తి గ్రామస్థులు

# విజయ డైరీ ఎన్నికల్లో ప్రభుత్వ ప్రమేయం లేదు

**-ఎన్నికల అధికారులను మేము కిడ్నాప్ చేయలేదు**

**-విజయ డైరీ చైర్మన్ ఎస్. వి జగన్ సవాల్ ను నేను స్వీకరిస్తున్న భూమా జగద్విఖ్యాత్ రెడ్డి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రుద్రవరం మండలం మాచినేని పల్లె విజయ డైరీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి ప్రమేయంలేదని పోలీసులను అడ్డుపెట్టుకొని నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తాలూకా టిడిపి యువ నాయకులు భూమాజగద్విఖ్యాత్‌రెడ్డిఅన్నారు.సోమవారంతెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు జరగకుండానే తాము ఎన్నికల అధికారులను కిడ్నాప్ చేశామని వైకాపా నాయకులు మాట్లాడుతున్నారని విజయ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి పొకడతోనే ఎన్నికల అధికారులు విసిగిపోయి ఏమి చేయాలో అర్థం కాక విధులకు గైర్హాజరయ్యారన్నారు. ఎర్రగుడి దీన్నే గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తి ప్రతి ఊరికి ఫోన్ చేసి జనాలను గుంపు చేసి గొడవలకు దారి తీసే విధంగా చేయాలని చెబుతున్నారని మా కార్యకర్తలు మాకు తెలపగా మా కార్యకర్తలను సిద్ధంగా ఉండాలని మేము సూచించామన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఉంటే ఎస్వీ జగన్ ను అరెస్టు చేయించే వాళ్ళం కదా అని అన్నారు. గంగుల వాళ్ళ ఇంట్లో ఉండడం వల్ల ఆయన కూడా అక్కడే ఆగిపోయారన్నారు. పోలీసులు ఇరు వర్గాల వారిని బయటకు రాకూడదని చెప్పారన్నారు. మేమెవరము ఆయనను నామినేషన్ వేయకుండా అడ్డుకోలేదన్నారు. ఆయన చేసిన సవాల్ను మేము స్వీకరిస్తున్నామని మేము ఆయనపై చేసిన ఆరోపణలన్నీ నిరూపిస్తామని అన్నారు. నిరూపిస్తే నీ ఆస్తులు అన్ని నీ వల్ల నష్టపోయిన విజయ డైరీ డైరెక్టర్లకు, విజయ డైరీ ఉద్యోగస్తులకు ఇవ్వాలని భూమా అన్నారు. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని అయ్యప్ప లో ఉన్నాడని, అయ్యప్ప స్వామి మీద గౌరవంతో ఆయనపై నేను ఏమీ మాట్లాడడం లేదని ఆయన మాల ధారణ తీసివేసిన అనంతరం ఆయన గురించి మాట్లాడతానని భూమా అన్నారు. విజయ డైరీ లో నాకు అవకాశం వచ్చినా రాకపోయినా ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా జగద్విఖ్యాత్ రెడ్డి

# రైతులకు అండగా కూటమీ ప్రభుత్వం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రైతన్నలకు కూటమీ ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం ప్రారంబించిన రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తిప్పనూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమె ల్యే మాట్లాడుతూ రైతన్న కోసం వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంకు మర్గం చూపేందుకు గాను సీఎం చంద్రబాబునాయుడు సోమవారం నుంచి వచ్చే నెల 3వ తేది వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏడు రోజులు జరిగే ఈ కార్యక్రమంకు రైతు సేవా కేంద్రమను యూనిట్గా తీసుకొని 24 నుంచి 29 వరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రత్యక్ష వరామర్శ చేపడతారన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సద్వినియోగం చేస కోవాలని కోరారు. కూటమీ ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకోసం ఎంతో పాటు పడుతుందన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు.రైతులకు సకాలంలో పంటలకు నీరు అందిస్తామని తెలిపారు. అనంతరం గ్రమస్థులుగ్రామంలోనిసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మహుమ్మదాఖాద్రీ, ఏవో హేమలత, మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, బేతాలబడేసా, నజీర్, నూరహమ్మద్, తిమ్మారెడ్డి, రమణ చౌదరి, జనసేన నాయకులు గానుగబాషా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.





# రైతు సంక్షేమమే కూటమిప్రభుత్వం లక్ష్యం

**– టమోటా,ఉల్లిగడ్డల ప్రాసెసింగ్ గ్రామాల్లో ఏర్పాటు– టీడీపీ ఇంచార్జీ**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టీడీపీ ఇంచారీ, బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్ రెడ్డి, రాజారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ ద్వారా మీ ఖాతాలో డబ్బు జమ అయిదా లేదా ఇంటింటికెళ్ళి రైతులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే రైతులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతు సంక్షేమం గురించి పట్టించుకొనే నాథుడే కరవయ్యారని ఆరోపించారు. గ్రామాల్లో రైతు పండించిన టమోటా, ఉల్లి పంటలకు ధర లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు గ్రామాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముందుగా ఆయన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొన పూజలుచేశారు. అనంతరం టీడీపీ ఇంచార్జీకి గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్, టీడీపీ నాయకులు న్యాయవాది విజయ్ కుమార్, చిదానంద, గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, లక్ష్మయ్య, మాలపల్లి లక్ష్మన్న, చాపల నగేష్, పోలీస్ శివ వీరేష్, బంద్రాల నరసింహా, హుసేని, నరసింహా, తిమ్మప్ప,హనుమంతు, వెంకట రాముడు, శ్రీనివాస్, జనసేన ఏసేపు, బిజెపి కృష్ణ, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న టీడీపీ ఇంచార్జీ

# అవుకు మండలంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

**అవుకుమేజర్,న్యూస్:**

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రానున్న ఐదు సంవత్సరాలు రైతులను రాజు చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా తెలిపారు. వీటిలో నీటి భద్రత డిమాండ్ అధారిత పంటలు అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు వంటివి అని తెలియజేశారు. ఇందులో భాగంగా చెన్నంపల్లె గ్రామంలో బనగానపల్లె మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. అలాగే రామాపురంలో టీడీపీ మండల అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి పాల్గొన్నారు. 90శాతం సబ్సీడీపై బిందు సేద్యం, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, ప్రకృతి వ్యవసాయం, పంటల సాగులో ఏఐ డిజిటల్ సేవలు శాటిలైట్ డిప్ టెక్ సహాయం మొదలగు వాటి గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వ్యవసాయ , ఉద్యానవన సహాయకులు, పశువైద్య సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు

**భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు**

(Local Governments in India)

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దేశ ప్రజలందరికి చట్టబద్ధమైన పాలనను అందించేందుకు గాను రాజ్యాంగాన్ని నిర్మించుకొని గత ఏడు దశాబ్దాలుగా చేస్తున్న కృషి ప్రపంచ ప్రజాస్వామ్యానికే తలమానికగా ఉన్నదనటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కీర్తించబడుతున్న భారత్ తన పరిపాలనలో గ్రామీణ, అణగారిన వర్గాలకు మొదటి ప్రాధాన్యతనివ్వడం హర్షించదగ్గ విషయం.

బ్రిటిష్ వలస పాలన కాలంలో మొదలైన చట్ట బద్ధమైన పాలన, ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకొనే విధానం, మెజారిటీ ప్రజల తీర్పు మేరకే ప్రభుత్వాల ఏర్పాటు, అధికార మార్పిడి శాంతియుతంగా జరగడం వంటి అంశాలు భారత పరిపాలన వ్యవస్థలో అత్యున్నతమైనవిగా పరిగణించబడతాయి. వలస పాలకులు రూపొందించిన చట్టాలు స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగం కావడం వల్ల ఆధునిక పరిపాలనకు అంకురార్పణ జరిగింది. భారతదేశ చరిత్రలో ప్రాచీన కాలం నుండే గ్రామ పరిపాలనకు సంబంధించిన అంశాల స్వభావాన్ని బట్టి చూస్తే గ్రామాలు చిన్న చిన్న రిపబ్లిక్లుగా కొనసాగాయని తెలస్తున్నది. వేద నాగరికత గ్రామీణ నాగరికత అయినందున వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరిగింది. కౌటిల్యుని అర్ధశాస్త్రంలో గ్రామ పరిపాలనకు సంబంధించిన అంశాలను పేర్కొనడమే కాకుండా మెగస్తనీస్ ఇండికాలో స్థానిక సంస్థలకు సంబంధించిన నిర్మాణం, విధుల గురించి స్పష్టంగా వివరించడం జరిగింది.

చోళుల కాలంలో గ్రామీణ సమాజం స్వయం పాలనతో స్వయం సమృద్ధిని కలిగి ఉండేవి. అన్ని కులాల ప్రజలు నివసించే గ్రామాలను "ఉర్" అని పిలిచేవారు (నేటికి గ్రామీణ ప్రాంతాలలో గ్రామాన్ని ఊరు అని పిలుస్తారు) గ్రామంలో పన్ను చెల్లించే వారందరూ ఇందులో సభ్యులుగా ఉండేవారు. ఒకటవ పరాంతకుడు వేయించిన ఉత్తర మేరూరు శాసనం చోళుల కాలం నాటి గ్రామీణ స్వపరిపాలనకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించింది. గ్రామ ప్రజలకు వివిధ సేవలు అందించేందుకు గాను "వారియర్లుగా పిలువబడే గ్రామ కమిటీలు ఉండేవి.

సిందూ నాగరికత కాలం నుండి బ్రిటీష్ వలస పాలకులు భారతదేశంలోకి రావడానికి ముందు దేశంలో పాలనా వ్యవస్థ వంశ పారంపర్య రాచరికం, సాంప్రదాయ పద్ధతులు, కుల రాజకీయాలు, ముఠా సంస్థలు గిరిజన పెద్ద వంటి రూపాలలో కొనసాగేది. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆచారాలు, కట్టుబాట్లు గత చరిత్ర ఆధారంగా చూసేవారు. ఒకే నేరానికి కులస్థాయిని బట్టి శిక్షలుండేవి. వర్ణవ్యవస్థలో ముందు వరుసలో వున్న బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాలు పరిపాలనలో క్రియాశీలపాత్ర పోషించడం జరిగేది.

బ్రిటీష్ వలసపాలకులు దేశంలో కుల పంచాయతీ వ్యవస్థను రద్దుచేసి చట్టబద్ధమైన పాలనకు పునాదులు వేయడం జరిగింది. కుల, మత, వర్గ వివక్షతకు తావులేకుండా ప్రజలందరికీ సమాన న్యాయం అందించడం, వ్యక్తియొక్క సామాజిక అంతస్తు అనేది కులం ఆధారంగా కాకుండా తను జీవిత కాలంలో ఆర్జించిన నైపుణ్యాల ఆధారంగా గుర్తించడం, వర్ణవ్యవస్థ వల్ల అంటరాని కులాలుగా ముద్రవేయబడ్డ దళితులకు విద్యను అందించి వారి సామాజిక అంతస్తును పెంచడం వంటి ఆధునిక భావనలు వెలుగులోకి రావడం జరిగింది.

1870లో నాటి వైస్రాయ్ లార్డ్ మేయో బ్రిటీష్ పాలనకు పరిపాలన, ఆర్థిక అంశాల పరంగా కొంత వెసులుబాటును కల్పించేందుకు గాను మొట్టమొదటి సారిగా వికేంద్రీకరణ విధానాన్ని అవలంబించడం జరిగింది.

అనంతరం 1882లో లార్డ్ రిప్పన్ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు గాను విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినందున రిప్పన్ను "భారతదేశ స్థానిక ప్రభుత్వాల పితామహుడు అని పిలవడం జరుగుతోంది. అంతేకాకుండా 1882 తీర్మానాన్ని "స్థానిక సంస్థల మాగ్నా కార్టా" గా కూడా పరిగణిస్తారు.

రిప్పన్ సిఫార్సులకు అనుగుణంగా 1884లో రూపొందించిన స్థానిక సంస్థల తీర్మానాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీలు, తాలుకా స్థాయిలో తాలుకా బోర్డులను, జిల్లా స్థాయిలో జిల్లా బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సంస్థలలో సభ్యుల ఎంపికకు సంబంధించి నిష్పక్షపాత ఎన్నికల విధానాన్ని అవలంబించడం అనేది పంచాయతీరాజ్ వ్యవస్థ పరిణామ క్రమంలో ప్రధాన మైలురాయిగా పరిగ ణించవచ్చు. స్థానిక పరిపాలనను



ఒక రాజకీయ విద్యా విధానం లాగా భావించినందునే ప్రజలు ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ప్రత్యక్షంగా పాల్గొనగలిగారు. నేడు పంచాయతీరాజ్ వ్యవస్థలో స్థానిక ప్రజలు ప్రజాస్వామిక వికేంద్రీకరణకు ప్రతిబింబమైన గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్లలో రాజకీయ భాగస్వామ్యాన్ని పొందగలుగుతున్నారు.

స్థానిక ప్రభుత్వాల పనితీరును సమీక్షించడానికి గాను 1907లో నియమించిన రాయల్ కమిషన్ (వికేంద్రికరణ కమిషన్) గ్రామ, తాలుకా, జిల్లా స్థాయి స్థానిక సంస్థలలో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రాతినిద్యం ఎక్కువగా ఉండాలని సలహా ఇవ్వడం జరిగింది. మాంటేంగ్–చెమ్స్ఫర్డ్ సంస్కరణల (1919)లో భాగంగా స్థానిక సంస్థల పరిపాలనను రాష్ట్ర జాబితాలో చేర్చడం జరిగింది. అనంతరం 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా రాష్ట్రాలకు పూర్తి స్వాతంత్ర్యాన్ని కల్పించడం వల్ల స్థానిక సంస్థలను ప్రజాస్వామ్య పద్ధతిలో సంస్కరించడానికి, వాటిని బలోపేతం చేయడానికి అవకాశం కలిగింది. బ్రిటీష్ పాలన ప్రజాస్వామ్య సూత్రాల ఆధారంగా కొనసాగినందున దీని ప్రభావం గ్రామీణ భారతావని పై ప్రత్యక్షంగా పడటం వల్ల ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులై తమను తాము పాలించుకునే మనోధైర్యాన్ని పొందగలిగారు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ఏర్పాటు జరగడం, రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామిక సంస్థల ఏర్పాటుకు అవకాశం ఏర్పడటం వల్ల సహజంగానే ప్రజలు ప్రభుత్వాల ఏర్పాటులో ఎన్నికల ద్వారా పాల్గొనడం జరిగింది.

సమ్మిళిత ప్రజాస్వామ్యం (Inclusive Democracy) లో దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రత్యక్షంగా భాగస్వాములు కావడం జరుగుతుంది. భారత దేశం ఎంచుకున్న ప్రజాస్వామ్య విధానం దేశంలో ఉన్న మెజారిటీ ప్రజలైన గ్రామీణుల అభ్యున్నతికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతున్నది. అయితే దేశ రాజకీయాలలో ముఖ్యంగా స్థానిక రాజకీయాలలో స్థానిక ప్రజలు క్రియాశీల పాత్ర పోషించాలన్న ఉద్దేశంతో రాజ్యాంగంలోని నిబంధన 40 ప్రకారం ప్రభుత్వాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి వాటికి అవసరమైన అధికారాలను, నిధులను, విధులను అప్పగించి స్థానిక స్వయం పాలనను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాణ కర్తలు భారత దేశాన్ని సంక్షేమ రాజ్యంగా (Welfare State) తీర్చిదిద్దే విధంగా అనేక రాజ్యాంగ నిబంధనలను రూపొందించారు. రాజ్యాంగం యొక్క మూలతత్వాన్ని ప్రతిబింబించే ప్రవేశికలో "భారత ప్రజలమైన మేము" అని పేర్కొనడం ద్వారా రాజ్యాంగానికి మూలం ప్రజలని తెలుస్తున్నది.

భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా పేర్కొనడం, పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమాన అవకాశాలను, స్వేచ్ఛను కల్పించేందుకు ప్రభుత్వాలు పాటుపడతాయని ఆదేశా సూత్రాల అమలు ద్వారా అణగారిన బడుగు , బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తాయని అర్ధమవుతున్నది.

వయోజన ఓటింగ్ ద్వారా నిర్ణీత కాలపరిమితిలో ఎన్నికలు జరిపి తద్వారా బాధ్యాతయుతమైన గల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రజాస్వామ్యం. మెజారిటీ సూత్రం ఆధారంగా కొనసాగే ప్రజాస్వామ్య ప్రక్రియలో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు గాను రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమసమాజాన్ని స్థాపించే సామ్యవాద తరహా ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా పంచవర్ష ప్రణాళికల రూపకల్పన, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ప్రధాన లబ్ధిదారులుగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను గుర్తించడం జరుగుతున్నది.

ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఉద్దేశంతో పేదరిక నిర్మూలన, సమానత్వ ప్రాతిపదికన సంపద పంపిణీ, (భూసంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, ప్రాజెక్టుల నిర్మాణం) ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించేందుకుగాను అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది. సాంఘీక న్యాయం ద్వారా కుల, మత, వర్గ, స్త్రీ, పురుష, అల్ప సంఖ్యాకులనే భేదం లేకుండా అందరికి సమాన హోదా కల్పించడం, సాంఘీకంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయటం జరుగుతున్నది. దీనికి గాను అంటరానితనాన్ని (నిబంధన 17) నిషేధించటం, రిజర్వేషన్ల ద్వారా అణగారిన వర్గాల సామాజిక అంతస్తును పెంచడం, సామాజిక అంతరాన్ని సూచించే విధంగా వున్న బిరుదులను, రాజభరణాలను రద్దు చేయడం (నిబంధన 18) జరిగింది.

భారత రాజ్యాంగం పౌరులందరికి కల్పించిన రాజకీయ న్యాయం ఆధారంగా సార్వత్రిక వయోజన ఓటుహక్కు ద్వారా రాజ్యవ్యవస్థ నిర్మాణ ప్రక్రియలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనడానికి అవకాశం కలిగింది. ఇది పౌరులలో రాజకీయ చైతన్యం పెరగడానికి కారణమవడమే కాకుండా ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రేరణగా నిలిచింది. ప్రజాస్వామ్యం గ్రామీణ నిరుపేదలకు కూడా అందుబాటులో ఉండాలంటే స్థానిక సంస్థల ఏర్పాటే ఏకైక పరిష్కార మార్గమన్న అభిప్రాయం దేశవ్యాప్తంగా వెల్లడయ్యింది.

గ్రామీణ ప్రజానీకం స్వీయ భాగస్వామ్యంతో అభివృద్ధిని అనుభవించేందుకు రూపొందించిన వ్యవస్థే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై పరిపాలనా భారాన్ని తగ్గించడంతో పాటు పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ప్రజాభాగస్వామ్యంతో స్థానిక ప్రాంత అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతున్నది. వీటి ద్వారా భవిష్యత్ దేశ ప్రజాస్వామ్య రాజకీయాలకు అవసరమైన శిక్షణ అందడంతో పాటు స్థానిక నాయకత్వం బలోపేతం కావడం జరుగుతున్నది.

సమ్మిళిత ప్రజాస్వామ్య రాజకీయ, ఆర్థిక అధికారాల ఆధిపత్యాన్ని తొలగిస్తుందన్న సిద్ధాంతం ఆధారంగా ఆవిర్భవించిన స్థానిక సంస్థలు, గ్రామ స్వరాజ్యం ఏర్పాటుకు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పనిచేసే వ్యవస్థ ఒక్క పంచాయతీరాజ్ వ్యవస్థ మాత్రమే. భారతదేశంలోని పంచాయతీ వ్యవస్థలో వివిధ ప్రతిబింబాలుగా నిలిచాయని చెప్పవచ్చు. ప్రజలకు దగ్గరగా ఉండడమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతోపనిచేసే వ్యవస్థ ఒక పంచాయతీ రాజ్ వ్యవస్థ మాత్రమే. భారత దేశంలో పంచాయతీ వ్యవస్థ లో వివిధ స్థాయిలలో సుమారు 30 లక్షల మందికి పైగా ప్రజా ప్రతినిధులు ఉండడం బహుశ ప్రపంచంలోనే అరుదైన విషయమని గమనించాలి. దేశానికి గ్రామలే పట్టుకొమ్మలు, భారతదేశం ఆత్మ గ్రామాలలో ఉందన్న మహాత్మాగాంధీ మాటలకు వాస్తవ రూపమే పంచాయతీరాజ్, గ్రామ్స్వరాజ్ ద్వారానే సాధ్యమవుతుంది. కాబట్టి ఇందులో స్థానిక ప్రజల రాజకీయ ప్రజాస్వామ్యం తప్పనిసరి. భారతదేశంలో మొట్టమొదటి గ్రామీణాభివృద్ధి పథకం అయిన సాముదాయక అభివృద్ధి కార్యక్రమాన్ని (Community Development Programme) 1952 అక్టోబర్ 2న ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత నివ్వడం జరిగింది.

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# నగరపాలక మేనేజర్‌కు అరుదైన గౌరవం


మేనేజర్ చిన్నరాముడు

**– ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం**
**– ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం ప్రకటింపు**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడుకు అరుదైన గౌరవం లభించింది. వచ్చే ఏడాది జనవరి 3, 4, 5వ తేదీల్లో గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు అతిథిగా హాజరు కావాలని ఆహ్వానిస్తూ పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్, మహాసభల ప్రధాన సమన్వయకర్త పి రామచంద్రులు అధికారిక ఆహ్వాన పత్రాన్ని పంపించారు. లేఖలో యన్ చిన్నరాముడు నగర పాలక సంస్థలో తెలుగు భాషా ప్రచారం, వికాసానికి అంకితభావంతో అందిస్తున్న విశిష్ట సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని, తెలుగు భాషాభిమానానికి ఆయన చూపుతున్న నిబద్ధత అనేక మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహాసభల ప్రధాన కార్యక్రమంలో ఆయనకు 'ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం' ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

# చదువుతోపాటు పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**– రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్**


గెలుపొందిన మౌలాలిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుంకన్న

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్‌ను పొందవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న అన్నారు. రాష్ట్ర స్థాయి సైక్లింగ్, బాక్సింగ్ పోటీలలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు విజయం సాధించడంతో విజేతలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకన్న మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ అండర్ –17 విభాగంలో సైక్లింగ్ పోటీలలో మౌలాలి అనే విద్యార్థిని విజయం సాధించి రెండ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే బాక్సింగ్ పోటీలలో జయశంకర్ అనే విద్యార్థి విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచారన్నారు. వీరిద్దరు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఇష్టంతో కష్టపడితే సాధించనది లేదని అన్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతి కనపరచాలన్నారు. క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని చెడువ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలవైపు మొగ్గు చూపాలన్నారు. రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచిన మౌలాలి, జయశంకర్‌లు మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బనగానపల్లె విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు పి. భాస్కర్ రెడ్డి తెలిపారు. 9వ తరగతి చదువుతున్న ఎం. అభిషేక్ రాజా పదవ తరగతి చదువుతున్న కె. అశోక్ నాయక్, ఈ నెల 22వ తేదీ శిరివెళ్ల మం డలం ఎర్రగుంట్లలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వీరు ప్రకాశం జిల్లా పిడుగురాళ్లలో జరిగేరాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఎంపికైన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, అధ్యాపక బృందం అభినందించారు.


రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

# రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి


కరపత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొలిమిగుండ్ల ఎంపిడిఒ దస్తగిరిబాబు, తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి నగర్ కాలనీలో తహశీల్దార్,ఎంపిడిఒ, ఎ.ఈ.ఒ నాగరాజు రైతులకు కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్రమణ్యం, శాంతి, వి.ఆర్.ఒ భార్గవి, రైతులుపాల్గొన్నారు.

# కోవెలకుంట్లలో రైతన్న మీకోసం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి నిర్వహించారు. వ్యవసాయ రంగంలో చేయబోయే ప్రధాన కార్యాచరణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే 5 సంవత్సరాల కాలంలో చేపట్టబోయే పనులపై వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం, వీటితో పాటు పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వాటి పట్ల రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అందించే ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు జిలాని, సులోచన, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఎమ్మార్పీఎస్ ర్యాలీ

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఆదోని జిల్లా సాధన సమితికి స్థానిక ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సోమవారం ఆదోని నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బండారి గిడ్డయ్య ఆధ్వర్యంలో 50 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో స్థానిక మున్సిపల్ మైదానం నుంచి బయలుదేరి దీక్షా శిబిరం వరకు ర్యాలీగావెళ్లారు. అనంతరంఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా ఆదోని పట్టణంలోని భీమాస్ కూడలిలో దీక్ష చేస్తున్న పెద్దహరివాణం మండలం, ఆదోని జిల్లా సాధన సమితికి వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు


ర్యాలీ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పివస్ వీరేష్ మాదిగ, ఆదోని నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గిడ్డయ్యలు మాట్లాడారు. ఆదోని డివిజన్ పరిధి నియోజకవర్గాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలు ప్రస్తుత జిల్లా కేంద్రమైన కర్నూలుకు వెళ్లాలంటే దాదాపు వంద కిలోమీటర్ల దూరం పైనే ప్రయాణించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వివిధ పనుల కోసం కర్నూలుకు పోవాలంటే ఎన్నో వ్యయ ప్రయాసాలు తప్పడం లేదన్నారు. ఆదోని కొత్త జిల్లాగా ఏర్పడితే జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పడంతో పాటు ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, వ్యాపారాలకు ప్రోత్సాహం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆదోని మండలాన్ని పరిపాలన సౌలభ్యం కోసం నాలుగు మండలాలుగా విభజించాలని, అదేవిధంగా ఆదోనిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి, పెద్దహరివాణం మండల సాధన సమితి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ధ్యేయం

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప -ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో చేరికలు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంనంద్యాల జిల్లాకార్యాలయంలోజరిగినప్రత్యేక సమావేశంలో జలవనరుల శాఖ, పంచాయతీ రాజ్ శాఖల నుండి సుమారు 20 మంది ప్రభుత్వ ఉద్యోగులుచేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడునాగేంద్రప్ప, కోశాధికారి బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, కె.ఆర్. సూర్యనారాయణ నాయకత్వంలో ఉన్న ఈ సంఘమే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను బలోపేతం చేస్తున్న ప్రధాన సంఘమని తెలిపారు. ఈ సభలో కొత్త సభ్యుల చేరిక సంఘ బలోపేతానికి విశిష్ట గుర్తింపునిచ్చిందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప ఉద్యోగులందరూ కార్యచరణల్లో సంపూర్ణంగా పాల్గొని సంఘ శక్తినిపెంచాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, డేవిడ్ సుందరం, సిటీ ఉపాధ్యక్షులు యేసురత్నం, మహిళా అధ్యక్షురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కూడా ఉద్యోగుల హక్కులు మరింత బలపర్చటం ఈ సంఘం ప్రధాన లక్ష్యమన్నారు. కేఆర్ సూర్యనారాయణ నేతృత్వంలో,ప్రభుత్వఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న సంఘం అని, కొత్త సభ్యులు ఈ చర్యలను మరింత శక్తివంతం చేస్తారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగుల వేదుకలను గుర్తించి, పెండింగ్ అయిన సమస్యలపై సరైన పరిష్కారాలను అందిస్తున్నందుకు ఆశాభావం ఉందని తెలిపారు.

# మహారాష్ట్ర పత్తిలోడు బోల్తా

**– తప్పిన ప్రమాదం– అధికలోడు వల్లే ప్రమాదం**
**– భయాందోళనకు గురైన కోల్‌మాన్‌పేట ప్రజలు**

**కోసిగి మేజర్ న్యూస్:** తమ సరుకును తొరగా తమ రాష్ట్రానికి తరలించాలన్న ఆశతో భయంతో లారీలకు అధికలోడును తరలిస్తుండగా లారీబోల్తాపడి పెద్ద ప్రమాదం తప్పిపోయింది. సోమవారం కోసిగి గ్రామరైతుల దగ్గర కొనుగోలుచేసిన పత్తిని మహారాష్ట్ర వ్యాపారస్తులు లారీలో తరలిస్తుండగా కోల్‌మాన్‌పేట గ్రామంలో అదుపుతప్పి పడిపోవడం జరిగింది. లారీ పరిమితంలోడు కాకుండా ఇష్టానుసారంగా


రోడ్డుపై బోల్తాపడిన మహారాష్ట్ర పత్తిలోడులారీ

లోడుచేసి లారీల్లో తరలిస్తూనే ఉన్నారు. అధికలోడును పర్యవేక్షించే అధికారులే కరువైపోయారు. అధిలోడులతో తరలిస్తూ ఎప్పుడుపడితే అప్పుడు లారీల్లో తరలిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా పత్తిలోడ్డులను రాత్రిసమయాల్లో రహస్యంగా రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిద్రావస్థలో మునిగి ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌మాన్‌పేట గ్రామంలో అధికలోడుతో లారీ బోల్తాపడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గుర య్యారు. దేవుడి దయవల్ల గ్రామస్తులకు ఎవరికి ప్రమాదం కాలేదని గ్రామస్తులు చర్చించుకుంటు న్నారు. అయితే లారీ బోల్తాపడడంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలుతో బయట పడ్డారు. కూలీలకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో మహారాష్ట్ర వ్యాపార్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# రైతన్నకు పంచసూత్ర సంక్షేమం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు పంచసూత్ర ప్రణాళికలతో వెళ్తున్నామని బండిఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు విధానాలు అవలంభించాలని వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై దృష్టి పెడితే పెట్టుబడి వ్యయం తగ్గుతుందని అన్నారు. సోమవారం బండిఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యవసాయంలో అభివృద్ధి కొరకై పంచసూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతుల అంశాల గురించి రైతులకు వివరించడం జరిగిందని అన్నారు. బండిఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడీఓ గాయత్రీ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, నాయకులు బ్రైద్ది లక్ష్మీ రెడ్డి, బూత్ కన్వీనర్ అంజద్ అలీ, సుబ్బయ్య సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పంచసూత్రాలను వివరించారు. అదే విధంగా కాకనూరు గ్రామంలో సచివాలయ సిబ్బందితో పాటు తెదేపా నాయకులు ఎర్రం నాగిరెడ్డి, నర్ల నాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన పంచసూత్రాల గురించి వివరించారు.


కాకనూరులో రైతుకు వివరిస్తున్న దృశ్యం

సూర్య

మంగళవారం | 25 నవంబరు 2025

# డ్రోన్ వినియోగ వివరాలను నమోదు చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని మద్యం దుకాణం విద్యార్థుల్లో చెడు అలవాట్లకు దారితీస్తోందని వచ్చిన ఫిర్యాదుపై దాన్ని తొలగించే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఇదే మండలంలో నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 340సి రహదారి కారణంగా బ్రాహ్మణకొట్కూరు రైతులు సాగు భూములకు వెళ్లలేకపోతున్నందున సమస్యను పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలంలో రీ సర్వే పనులను తహశీల్దార్ హాజరుకాకపోవడం పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బన్నూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ, వ్యవసాయాధికారులకు సూచించారు. అలాగే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు కేటాయింపులో లోపాలు రాకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలకు అందజేసి డ్రోన్ల వినియోగాన్ని ప్రతిరోజు డ్రోన్ మార్ట్‌లో నమోదు చేయాలని ఎన్ని గంటలు ఫ్లై చేశారో ఏ పనులకు వినియోగించారో శాఖాపరమైన ఈమెయిల్ ఐడిలతో కలెక్టరేట్‌కు పంపాలని కలెక్టర్ సూచించారు.

**సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సహకరించండి :** ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న దేశవ్యాప్తంగా నిర్వహించే సాయుధదళాల పతాక దినోత్సవం సందర్భంగా సైనికుల సంక్షేమ నిధికి జిల్లా ప్రజలు ఉదారంగా చేయూత అందించాలని కలెక్టర్ రాజకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఫ్లాగ్‌డే పోస్టర్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సైనిక్ సంక్షేమ అధికారి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో శత్రువులను ఎదుర్కొంటూ అంతర్గత విపత్తుల సమయంలో ప్రజలను రక్షిస్తూ సాయుధ దళాలు దేశం కోసం అపారమైన త్యాగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు అండగా నిలవానే ఉద్దేశంతో ఫ్లాగ్‌డే నిధి సేకరణ చేపడతామని తెలిపారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన పెంచాలి :** ప్రజల్లో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందితే జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడం సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కల్పించే గోడ పత్రికను జిల్లా కలెక్టర్ రాజకుమారి, జేసీ కార్తీక్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేయాలన్నారు.

# ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలి



ర్యాలీలో బైక్ నడుపుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాల్సిందేనని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం ఎస్పీ విక్రాంత్‌పాటిల్ హెల్మెట్ ధరించి బుల్లెట్ బైక్ నడిపి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ కొండారెడ్డి బురుజు నుండి కంట్రోల్ రూం, కిడ్స్ వరల్డ్, రాజ్‌విహార్, కలెక్టరేట్ మీదుగా సిక్యాంపు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించి ఉంటే చనిపోకుండా బతికి బయట పడే అవకాశం ఉండేదేమో అనే విధంగా బాధిత కుటుంబాలు చెప్పడం జరిగిందని ఆ రోడ్డు ప్రమాదాల వీడియోలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించకుంటే మొదటిసారి అవగాహన కల్పిస్తామని, తర్వాత కౌన్సిలింగ్ చేస్తామని తెలిపారు. అనంతరం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన ర్యాలీలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు మన్సూరుద్దీన్, విక్రమసింహ, తేజామూర్తి, చంద్రబాబునాయుడు, మధుసూదన్‌రావు, పార్థసారథి, ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో డైరెక్టర్ సుకుమార్



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ డైరెక్టర్ సుకుమార్ సోమవారం శ్రీశైలం పుణ్య క్షేత్రాన్ని సందర్శించారు.భ్రమరాంబ మల్లికార్జున స్వామి,అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం వేద ఆశీర్వచనాలు చేసి, శేష వస్త్రంతో సత్కరించి,లడ్డూ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు,స్థానికులు సుకుమార్తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# తలరాతను మార్చేది 'భగవద్గీత'



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీ విరజానంద స్వామీజీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తలరాతను మార్చేది భగవద్గీత అని అచలానందాశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామీజీ అన్నారు. కర్నూలు జిల్లాకు గాను ఈ నెల 30న నగరంలోని సి క్యాంపులోని తితిదే కళ్యాణ మండపంలో నిర్వహించనున్న భగవద్గీత కంఠస్థ పోటీల కరపత్రాలను సోమవారం పీఠాధిపతి విరజానంద స్వామీజీ తితిదే కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానముల హింధూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వీరజానంద స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే భగవద్గీతను నేర్పడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరగడంతో పాటు గొప్ప వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుందన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరు ప్రతి ఇంటా భగవద్గీత-ప్రతి నోటా భగవద్గీత అని సంకల్పించుకోవాలని సూచించారు. ఈ ఏడాది పోటీలను మూడు విభాగాలుగా నిర్వహిస్తున్నారని 6నుండి 9వ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము మొత్తం 27శ్లోకాలు, 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగము మొత్తం 24శ్లోకాలు, 18సం॥ల నుండి 45ఏళ్లలోపు వారికి నిత్య జీవితంలో భగవద్గీత-భావ విశ్లేషణ అనే అంశంపై ఈ పోటీలు కర్నూలు జిల్లా వారికి మాత్రమే నిర్వహించబడునని తెలిపారు. ప్రతి విభాగం నుండి విజేతలను గుర్తించి వారికి ప్రథమ బహుమతి రూ.1116లు, ద్వితీయ బహుమతి రూ.816లు, తృతీయ బహుమతి రూ.516లతో పాటు తితిదే నుండి ప్రశంసపత్రం, జ్ఞాపికను బహుకరించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు తమ పాఠశాల, కళాశాలల నుండి విద్యార్థుల జాబితాను 9059802265కు వాట్సప్ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదా విష్ణు సహస్రనామ పారాయణ సంఘం అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా, ధార్మిక సంస్థల ప్రతినిధులు తుమ్మేపల్లె శ్రీనివాసులు, ఆకుల జయకృష్ణ, ఎ హరి, వంశీ, వేణుగోపాల్, నరహరి, వెంకట రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జీడీపీని చేరిన హంద్రీనీవా (హెచ్‌ఎన్‌ఎస్) నీరు

**- 150 క్యూసెక్కు నీర చేరిక**



హెచ్‌ఎన్‌ఎస్ నీరు జీడీపీ చేరిన దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టును హంద్రీనీవా(హెచ్ఎన్ఎస్, శ్రీశైలంబ్యాక్ వాటర్) సోమవారం ఉదయం చేరాయి. హంద్రీనీవాలో గత నాలుగు రోజుల క్రితం 200 క్యూసెక్కుల నీరు జీడీపీ కి విడుదల అయితే సోమవారం జీడీపీకి 150 క్యూసెక్కులు చేరినట్లు జీడీపీ అధికారులు తెలిపారు. విడుదల అయిన నీరు వాగులు వంకలు ద్వార వృధాగా పోగా జీడీపీలోకి చేరేలోపు 150 క్యూసెక్కులు చేరనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్ కు గాను గత మూడు రోజుల క్రితం జీడీపీ నీటి విడుదల చేశారు. ఇప్పటి " వరకు ప్రాజెక్ట్ కింద దాదాపు 13వేల ఎకరాలు సాగు అవుతున్నట్లు తెలుస్తుంది. పంటలు చేతికి అందే వరకు సాగు నీరు విడుదల చేయాల్సి వస్తుంది. అంటే వచ్చే ఏడాది మర్చి నెల చివరి వరకు సాగు నీరు అందించాల్సి ఉంటుంది.

# ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి మంత్రి రూ.కోటి విరాళం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ రూ.కోటి విరాళం అందచేశారు. ఈ నెల 11న ప్రకటించిన విధంగా ఉర్దూ యూనివర్సిటీ బిల్డింగ్ పనుల నిమిత్తం రూ.కోటి విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొ. లోకనాథ్‌లు కృతజ్ఞత పూర్వకంగా మంత్రి టీజీ భరత్‌ను కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ త్వరితగతిన యూనివర్సిటీ పనులు పూర్తి చేయించి త్వరలోనే మీ సొంత బిల్డింగ్‌లోనే క్లాసులు జరిగేలా మరియు యూనివర్సిటీ అభివృద్ధికి నావంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



మంత్రి టీజీ భరత్‌ను సత్కరించిన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ తదితరులు

# రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి వెళ్లే రహదారి ప్రపోజల్‌ను పరిశీలించిన జెసి



రోడ్డు ప్రపోజల్‌ను పరిశీలిస్తున్న జెసి నూరుల్ కమర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న లైన్స్ ఇండస్ట్రీకి హుసేనాపురం గ్రామం నుండి వెళ్లే రహదారి ప్రపోజల్స్‌ను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జడ్ఎం, తహశీల్దార్ విద్యాసాగర్, రిలైన్స్ మేనేజ్‌మెంట్ వారితో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పట్టా భూములు ఎంతెంత ఉన్నాయో సర్వే నెంబర్ ప్రకారం ప్రణాళిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రిలయన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఏపిఐఐసికి పైప్‌లైన్ వెళ్లే మార్గాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ :**

మండల కేంద్రంలోని ఏపిఐఐసికి నీటి పైప్‌లైన్ వెళ్లే మార్గాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సోమవారం పరిశీలించారు. కేతవరం నుండి పూడిచెర్ల వరకు ప్రభుత్వ భూముల్లోనే పైప్‌లైన్ పోయే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. అలాగే కెఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా కాంట్రాక్టర్‌కు వారంరోజుల వివరణ పైప్‌లైన్ గురించి ప్రణాళిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, తహశీల్దార్ విద్యాసాగర్, ఏపిఐఐసి బృందం మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 82 ఫిర్యాదులు - ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని నంద్యాల బొమ్మలసత్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షెరాన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 82 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సిబ్బందికి ఆదేశించారు.

